# గంగావత్ భారతి లక్ష్మణ్ నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించండి...

## ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్...





సాక్షి శ్రీ దినపత్రిక గార్ల ప్రతినిధి (వి. వెంకటేశ్వర్లు **9705884745**)గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఎం తెలుగుదేశం పార్టీలు మద్దతు తెలిపిన  బి.ఆర్.ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంగావత్ భారతి లక్ష్మణ్ నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పార్టీ శ్రేణులను పట్టణ ప్రజలను కోరారు, శు క్రవారం సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గార్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ సిపిఎం తెలుగుదేశం పార్టీలు తమ సర్పంచ్ అభ్యర్థి గంగావత్ భారతి లక్ష్మణ్ నాయక్ గెలుపును కాంక్షిస్తూ పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి సిపిఎం రాష్ట్ర నాయకులు పాలడుగు భాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ర్యాలీ అనంతరం మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్ లో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి సిపిఎం రాష్ట్ర నాయకులు పాలడుగు భాస్కర్ లు మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యలో  ఉంటూ గార్ల  మాజీ సర్పంచ్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన వారికి ప్రజా సమస్యల గురించి అవగాహన ఉంటుందని తెలుపుతూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ సిపిఎం తెలుగుదేశం పార్టీల అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సిపిఎం తెలుగుదేశం పార్టీల  నాయకులు మాజీ ప్రజా ప్రతినిదులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ పానుగంటి రాధాకృష్ణ  శీలంశెట్టి రమేష్ కందునూరి శ్రీనివాస్ అలవాల సత్యవతి ఎండి ఖదీర్ రాములు కత్తి సత్యం నాగరాజు మండల నాయకులు అభిమానులు కార్యకర్త తదితరులు పాల్గొన్నారు...

# బానోత్ పార్వతి హతిరామ్ నాయక్ ను ఆశీర్వదించండి...

## -ఎమ్మెల్యే కోరం కనకయ్య...



సాక్షి శ్రీ దినపత్రిక గార్ల ప్రతినిధి (వి. వెంకటేశ్వర్లు 9705884745)గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిపిఐ పార్టీ మద్దతు తెలిపిన బానోత్ పార్వతి హతిరామ్ నాయక్ ను ఆశీర్వదించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్టీ శ్రేణులను పట్టణ ప్రజలను కోరారు శుక్రవారం సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా



గార్ల సర్పంచ్ అభ్యర్థి బానోత్ పార్వతి హతిరామ్ నాయక్ వార్డు సభ్యుల విజయాన్ని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం గార్ల మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేయాలన్న అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# గెలుపే లక్ష్యంగా పూనెం కవిత విస్తృత ప్రచారం

# కవిత గెలుపు ఖాయం అంటున్న ప్రజలు



ఇల్లందు సాక్షి శ్రీ: ఇల్లందు మండలంలోని విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పూనెం కవిత గెలుపే లక్ష్యంగా గ్రామ పంచాయతీలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. తాను గతంలో చేసిన అభివృద్ధి పనులను ,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు .శుక్రవారం రాత్రి విజయలక్ష్మి నగర్ లో నిర్వహించిన ప్రచారంలో సిపిఐ నేత సారయ్య పాల్గొని పూనెం కవిత గెలుపుతోనే గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి చెందాలంటే ఉంగరం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కవితను గెలిపించాలని ప్రజలను కోరారు కవితను ప్రతి ఒక్కరు ఆశీర్వదించి గెలిపించాలన్నారు ఈ ప్రచారంలో స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు పోలీసుల ఫ్లాగ్ మార్చ్..

## సీఐ భూక్య రవికుమార్...




సాక్షి శ్రీ దినపత్రిక గార్ల ప్రతినిధి (వి. వెంకటేశ్వర్లు **9705884745**)మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు గార్ల మండలంలో నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గార్ల బయ్యారం సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు జరిగే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాలుగా చర్యలు చేపడతామని సిఐ రవికుమార్ తెలిపారు. శాంతి భద్రతలకు విగాంతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన  చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎస్సై సాయికుమార్, బయ్యారం ఎస్సై.తిరుపతి, ఎస్సై మైబూబి, మరియు సిబ్బంది పాల్గొన్నారు...

# మోకాళ్ళ లావణ్యను ఆశీర్వదించండి

# కాంగ్రెస్ తోనే గ్రామపంచాయతీలు అభివృద్ధి

## ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

## సి ఎస్ పి బస్తి లో ప్రచారానికి తరలివచ్చిన జనం







ఇల్లందు సాక్షి శ్రీ: ఇల్లందు మండలం సి ఎస్ పి బస్తి గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోకాళ్ళ  లావణ్య ను ప్రజలందరూ ఆశీర్వదించి కత్తెరపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. శుక్రవారం సిఎస్పి బస్తి గ్రామపంచాయతీలో పలు వార్డులలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామపంచాయతీలలో  అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని మోకాళ్ళ లావణ్యను గెలిపించుకొని తమ గ్రామ పంచాయతీని సమగ్ర అభివృద్ధి చేసుకోవాలని కోరారు .అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు .గ్రామ పంచాయతీలోని ప్రతి అర్హుడుకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు .ఈ ప్రచార కార్యక్రమానికి పంచాయతీలోని అధిక సంఖ్యలో జనం తరలివచ్చి ఎమ్మెల్యేకు తన స్వాగతం పలికారు ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ కృష్ణ ప్రసాద్ యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఈ సం లక్ష్మణ్ ,ఇంచార్జ్ లు మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పత్తి స్వప్న గిన్నారపు రజిత వార్డు మెంబర్లు ప్రజలు పాల్గొన్నారు

# ఇందిరానగర్ లో హోరెత్తిన ప్రచారం

## -పాల్గొన్న ఎమ్మెల్యే కోరం

## పాయం లలిత గెలుపుతో ఇందిరానగర్ సమగ్ర అభివృద్ధి



ఇల్లందు సాక్షి శ్రీ:ఇందిరానగర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాయం లలిత ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు.



ప్రచారానికి వందలాది మంది స్వచ్ఛందంగా తరలివచ్చి లలితకు అండగా నిలబడ్డారు. లలిత గెలుపు ఖాయమని ఇక మెజార్టీ కోసమే కృషి చేయాల్సి ఉంటుందని స్థానికులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంటున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపించుకొని గ్రామపంచాయతీలో మరింత అభివృద్ధిని కొనసాగించుకోవాలని ప్రజలను కోరారు. పాయం లలిత గెలుపు కోసం అధిక సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారానికి తరలివచ్చి లలితను ఆశీర్వదించారు. తమ ఓటు మీకేం అంటూ లలితకు హామీ ఇచ్చారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.